# ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

పర్యావరణ్ భవన్, ఆటోనగర్, విజయవాడ-520 007.
ఫోన్ నెం. 0866-2463200, వెబ్‌సైట్ : pcb.ap.gov.in


## ప్రకటన

నీటి కాలుష్యం ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగిస్తోంది. కలుషిత నీటి వినియోగం వల్ల డయేరియా, కలరా వంటి వ్యాధులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు పెరగడం, జీవవైవిధ్య నష్టం, పర్యావరణ అసమతుల్యతల వంటివి ఏర్పడుతున్నాయి.

భారత ప్రభుత్వం పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (Ministry of Environment, Forest and Climate Change) ఆధ్వర్యంలో, జల (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం, 1974 ప్రకారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని రాష్ట్రంలోని జల వనరుల పరిరక్షణ బాధ్యతకు నిర్దేశించడమైంది. ఈ చట్టం ప్రకారం నదులు, చెరువులు, కాలువలు, బావులు, భూగర్భ జలాలు వంటి జలవనరులను కాలుష్యం నుంచి రక్షించడం, నీటి నాణ్యతను కాపాడటం కాలుష్య నియంత్రణ మండలి బాధ్యత.

ఈ నేపథ్యంలో తీసుకోవాల్సిన నియంత్రణ చర్యలు (Control Measures) కీలకం. పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు మరియు ఇతర సంస్థలు తమ కార్యకలాపాల సమయంలో ఉత్పత్తి అయ్యే మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలను సరైన శుద్ధి వ్యవస్థల ద్వారా శుద్ధి చేసి మాత్రమే విడుదల చేయాలి. నీటి వనరులు, డ్రైన్లు లేదా బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు పారవేయడం కఠినంగా నిషేధించబడింది. గృహ వ్యర్థాలు, ప్లాస్టిక్, ప్రమాదకర పదార్థాలను నీటి వనరుల్లో వేయకుండా ప్రతి పరిశ్రమ, సంస్థ పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలి.

సెక్షన్ 25, జల (కాలుష్య నివారణ మరియు నియంత్రణ), చట్టం 1974 ప్రకారం పెద్ద పెద్ద గృహసముదాయాలు, ఆసుపత్రులు, పరిశ్రమలు, హోటళ్లు, విద్యాసంస్థల హాస్టళ్లు తదితర ప్రాజెక్టులు మురుగు నీటి వ్యవస్థను సమర్థంగా నిర్వహించడంతోపాటు... వీలైతే తిరిగి వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసుకోవడం ఎంతో అవసరం. అలానే ఏ పరిశ్రమను స్థాపించాలన్నా లేదా నిర్వహించాలన్నా ముందుగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నుండి స్థాపన అనుమతి (Consent to Establish - CTE) మరియు నిర్వహణ అనుమతి (Consent to Operate - CTO) పొందడం తప్పనిసరి. ఈ సమాచారాన్ని తేదీ. 23.12.1996, తేదీ. 30.4.1999, తేదీ. 1.5.2004లో ప్రజా ప్రయోజనార్థం ప్రచురించడం జరిగింది.

వ్యర్థాలను నీటి వనరులలో పారవేయడం, నిర్దేశిత ప్రమాణాలను మించిన కాలుష్య జలాలను నీటివనరుల్లో విడుదల చేయడం శిక్షార్హమైన నేరాలు. ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ చట్టం ప్రకారం 15 లక్షల రూపాయల వరకూ పర్యావరణ పరిహారం విధించడం, కేసులు నమోదు చేయడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఉల్లంఘనల తీవ్రతను బట్టి పరిశ్రమలను మూసివేయడం, విద్యుత్ మరియు నీటి సరఫరాలను నిలిపివేయడం వంటి ఆదేశాలు జారీ చేయబడును. మరిన్ని వివరాలకు: **https://pcb.ap.gov.in/PCBLive** సందర్శించగలరు.

సం/-
సభ్య కార్యదర్శి, ఏపీపీసీబీ, విజయవాడ.

**Andhra Pradesh Pollution Control Board**

Paryavarana Bhavan, Auto Nagar, Vijayawada – 520 007

Phone No. 0866-2463200, Website: pcb.ap.gov.in

# NOTICE

Water pollution is causing severe harmful effects worldwide. The use of contaminated water leads to diseases such as diarrhea, cholera, long-term health problems, loss of biodiversity, environmental imbalance, and many other issues.

Under the direction of the Ministry of Environment, Forest and Climate Change, Government of India, the Andhra Pradesh Pollution Control Board has been entrusted with the responsibility of protecting water resources in the state under the Water (Prevention and Control of Pollution) Act, 1974. Under this Act, it is the duty of the Pollution Control Board to protect water bodies such as rivers, lakes, canals, ponds, and groundwater from pollution, and to maintain water quality.

In this context, the following Control Measures are essential. Industries, commercial establishments, and other organizations must treat the effluent (wastewater) generated during their operations through proper treatment systems and only then release it. Disposal of waste into water bodies, drains, or open areas within public places is strictly prohibited. Every industry and establishment must responsibly ensure that household waste, plastics, hazardous materials, and similar items are not disposed of into water bodies.

As per Section 25 of the Water (Prevention and Control of Pollution) Act, 1974, large household amenities, hospitals, industries, hotels, educational institution hostels, and other projects are required to implement proper wastewater management systems... and also make arrangements for their reuse. Similarly, any industry that is to be established or operated must first obtain Consent to Establish (CTE) and Consent to Operate (CTO) from the Andhra Pradesh Pollution Control Board. This information was published in the Government Gazette on 23.12.1996 and 30.4.1999, and again on 1.5.2004 for public awareness.

Disposing of waste into water bodies, releasing polluted water beyond prescribed limits into water resources — these are serious offences. Violators are liable to be penalized with fines up to Rs. 15 lakhs under this Act, cases may be filed, and legal action may be taken. Orders may also be issued to close the offending industries, disconnect electricity and water supply based on the severity of violations. For more information visit: **https://pcb.ap.gov.in/PCBLive**

**Sd/-**

**Member Secretary, APPCB, Vijayawada.**